సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,23 సెప్టెంబర్ 2024


## డ్రైన్లు పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :**పట్టణంలోని పలు వార్డుల పరిధిలో ప్రధాన డ్రైనేజీ ను మున్సిపల్ కమీషనర్ యంఅంజయ్య ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగాకమీషనర్ మాట్లాడుతూ మురుగు సమస్యలు లేకుండా ప్రతి రోజు డ్రైనేజీ శుభ్రం చేసే పనులను చేపట్టామని అన్నారు.మురుగు నీరు లేకుండా చేయడం వల్ల దోమల సమస్య రాదని, ప్రజలు అంటూ రోగాల భారిన పడకుండా ఉంటారని తెలిపారు.డ్రైనేజీలలో చెత్తాచెదారం, కాగితాలు, ప్లాస్టిక్ కవర్లు వేయకుండా ఉండాల్సిన బాధ్యత స్థానికులపై ఉందన్నారు. అనంతరం డంపింగ్ యాడ్‌లో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేయించారు. ఈకార్యక్రమంలోమాజీ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు,మాజీ కౌన్సిల్ తిరుమని శశిదేవి, మున్సిపల్ సిబ్బంది. సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 12 మందిపై కులధూషణ కేసు నమోదు

**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్ :** బొర్రంపాలెంలో కులం పేరుతో ఒక సామాజిక వర్గానికి చెందిన కొందరిని దూషించారనే ఆరోపణపై 12 మంది పై కుల దూషణ కేసు నమోదు అయింది.పోలీసులు తెలిపిన కథనం మేరకు ఆ గ్రామంలోని ఒక సామాజిక వర్గానికి చెందిన కొందరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించే విధంగా సామాజిక మాధ్యమంలో శనివారం పోస్టులు పెట్టారు. అలా ఎందుకు పెట్టారని ప్రశ్నించిన గుండె నాగేంద్ర అనే వ్యక్తితోతో పాటు మరికొందరిని కులం పేరుతో వారు ధూషించారని బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో తోట ప్రసాద్,సూరితో పాటు మరో పదిమందిపై ఆదివారం కుల ధూషణ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం జయబాబు తెలిపారు.

# మారేడుమిల్లి జలపాతంలో ఏలూరు ఆశ్రం విద్యార్థుల గల్లంతు





**- ఇద్దరు క్షేమం - ముగ్గురి కోసం ముమ్మర గాలింపు**

**- గాలింపు ముమ్మరంచేయాలని మంత్రి పార్థసారధి ఆదేశం**

**మారేడుమిల్లి/ ఏలూరు, మేజర్ న్యూస్ :** ఏలూరు ఆశ్రమం మెడికల్ కళాశాలకు చెందిన 14 మంది విద్యార్థులు విద్యార్థులు ఆదివారం పిక్నిక్ కోసం అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారేడు మల్లి ప్రాంతానికి కారులో వెళ్లారు.భారీ వర్షానికి ఆకస్మికంగా పొంగి పోర్లిన జలతరంగని. దీనితో విద్యార్థిని విద్యార్థులు గల్లంతయ్యారు. వారికోసం ముమ్మురంగా గాలించి, ఇద్దరిని ఒడ్డుకు చేర్చి ఆసుపత్రికి తరలించారు. జలతరంగని వద్ద అప్పుడే స్నానాలకు వెళ్లిన మెడికోలు. భారీ వర్షానికి ఒక్కసారిగా పొంగిన జలతరంగని.

- అప్పుడే జలతరంగనీలోకి దిగిన విద్యార్థులు ఒక్కసారిగా వర్షంపడి వాగుఉధృతంగారావడంతో గల్లంతైన ఐదుగురు విద్యార్థులు.గల్లంతైన వారిలో నలుగురు అమ్మాయిలు, ఒక అబ్బాయి ఉన్నారు.ఇద్దరు అమ్మాయిల ఆచూకీలభ్యం.వారిని రెస్క్యూ టీమ్ సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.వారిని రంపచోడవరం ఆస్పత్రికి తరలించారు. మిగిలిన ముగ్గురుసిహెచ్‌హరదీప్,డి.సౌమ్య, వి.అమృత అనే విద్యార్థులకోసం రెస్క్యూటిమ్, పోలీసులుగాలింపు చర్యలు చేపట్టారు.

**గల్లంతైన మెడికోల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలి : మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశం..**

అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా మారేడుమిల్లిలో విహారయాత్రకు వెళ్లిన ఏలూరు ఆశ్రమ వైద్య కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థుల గల్లంతుపై రాష్ట్ర సమాచార పౌర సంబందాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గల్లంతైన విద్యార్థుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని మంత్రి పార్థసారథి అల్లూరి జిల్లా అధికారులను ఆదేశించారు. ఏలూరు జిల్లా ముసునూరు మండలంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పర్యటిస్తున్న మంత్రి పార్థసారథికి విద్యార్థుల గల్లంతు విషయం తెలిసిన వెంటనే ఏలూరు, అల్లూరి జిల్లా కలెక్టర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యసేవలందించాలని, గల్లంతైన విద్యార్థుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.





రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారది,.

'ముసునూరు మండలంలోని పలు గ్రామాలలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం

**ముసునూరు,మేజర్‌న్యూస్ :** ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహనిర్మాణశాఖా మంత్రి కొలుసుపార్థసారథి చెప్పారు. ఏలూరు జిల్లా ముసునూరు మండలం గుళ్ళపూడి వలసపల్లి గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి 100 రోజుల్లో ఎన్.డి.ఏప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను తెలియజేసి, అక్కడ ప్రజల సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ముసునూరు మండలంలో ఆదివారం 81 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి పార్థసారథి శంఖుస్థాపనలు చేశారు. ముసునూరు మండలం గుళ్ళపూడి గ్రామంలో 30 లక్షల రూపాయలతో నిర్మించే సి,సి,రోడ్లు, వలసపల్లి గ్రామంలో రూ.21 లక్షలు, ముసునూరు గ్రామంలో రూ.30 లక్షలతో నిర్మించే సి,సి,రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని మంత్రి అన్నారు.ఈ సందర్భంగా తనను కలిసి సమస్యలను తెలిపిన ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతు నూజివీడు నియోజకవర్గంలో ఎక్కడా త్రాగునీరు సమస్య లేకుండా చూస్తానని, అవసరమైన ప్రదేశాలలో బోర్లు ఏర్పాటు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. నూజివీడు నియోజకవర్గంలో గతంలో మూతపడిన పరిశ్రమలను త్వరలో పునప్రారంభించి తద్వారా మరింత మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు.గుళ్ళపూడి ,గుడిపాడు గ్రామాలలో పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొని రాగావెంటనే సమస్యలు పరిష్కరించమని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. గుళ్లపూడిలో త్రాగునీటి, సమస్య, డ్రైనేజీ సమస్య, సి,సి,రోడ్ల సమస్య ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించిన మంత్రికి గ్రామస్తులు తమ హర్షాన్ని ఆనందాన్ని వ్యక్తంచేశారు.గుడిపాడులో వీధి దీపాలు, విద్యుత్,స్తంభాలు, రోడ్లు, మురుగునీటిదీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులుకు మంత్రి ఆదేశించారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు తెలుగుదేశం జనసేన, బి, జె, పి, కూటమి నాయకులు ,గద్దె, రఘు,ఎమ్, బుజ్జియ, ఎమ్, సురేంద్ర, సిఎచ్,దామోదరరావు,ఎన్,సత్యన్నారాయణ,ఎ,సీతారామరాజు, తహ శీల్ధార్, మండల అభివృద్ధి అధికారి, పంచాయతీరాజ్ అధికారులు, విద్యుత్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో 100 రోజుల్లో రాష్ట్రంలో ఎన్నో మార్పులు

**ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్**



**మొగల్తూరు, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ప్రజలకు ఉపయోగపడే ఎన్నో మార్పులు తీసుకురాగలిగామని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. ఆదివారం మండలంలోని పేరుపాలెంనార్త్ గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం"అనే కార్యక్రమం నిర్వహించ బడింది. ఈ కార్యక్ర ంమంలో శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 100 రోజుల్లో నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతు మెగా డీఎస్సీ తో 16,437 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేపటడం, పేదలకోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం రూ.5 లతోనే ఆకలి తీర్చే అన్న క్యాంటిన్లను ప్రారంభించడం,ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ ఆక్ట్ ను రద్దు చేసి ప్రజల ఆస్తులు భద్రత కలిపించడం,ప్రతి నెల ఒకటో తరికునే ఉద్యోగులకు జీతాలు,రూ.16774.47 కోట్లు ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతలను ఆదుకోవడం తదితర మార్పులు తీసుకు వచ్చామని ఎమ్మెల్యే అన్నారు. విజయవాడ నగరం వరదల తో ముంచెత్తితే 10 రోజులు పాటు బసులో ఉండి నిద్రాహారాలు మాని ప్రజలను ఓతండ్రిలా ముఖ్యమంత్రి చంద్ర బాబు కాపాడారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నరసాపురం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి గురించి తెలిపారు. నియోజకవర్గంను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని త్రాగు నీరు సమస్య లేకుండా చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి కొవ్వలి యతిరాజ మోహన్ నాయుడు, తెలుగు దేశం పార్టీ ఇంఛార్జ్ పొత్తూరి రామరాజు, కోటిపల్లి వెంకటేశ్వర రావు కొల్లాటి గోపికృష్ణ,వలవల నాని, గుబ్బల నాగరాజు, గుబ్బల మారాజు, బందెల రవీంద్ర, నిప్పులేటి తారక రామారావు, మేళం బన్ను, పేరుపాలెం వెంకన్న, గుండబత్తుల బాబీ,తోట వెంకటేష్, కొప్పినేని రెడ్డియ్య నాయుడు,వడ్డీ సూర్యనారాయణ,కటికల చంద్రరావు, ఇనుకొండ నగేష్, చాల్ల సూర్యరావు,కొట్టు రాము,పాల్గొన్నారు.

## హేతువాది, అభ్యుదయ కవి గురజాడ అప్పారావు



**ఏలూరు, మేజర్‌న్యూస్ :** ప్రముఖ తెలుగు రచయిత గురజాడ అప్పారావు గొప్ప సంఘసంస్కర్త, సాహితీకారుడు, హేతువాది, అభ్యుదయ కవి అని%ం% ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) ఏలూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వరక శ్యామల, మన్నవ యామిని కొనియాడారు. ఏలూరులో వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం నందు గురజాడ అప్పారావు 162వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సదస్సును ఏర్పాటు చేయడం జరిగినది.ఈ సదస్సులో వరక శ్యామల, మన్నవ యామిని మాట్లా డుతూ గురజాడ తన కవిత,రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి అన్నారు. తెలుగు సాహిత్యాన్ని సుసం పన్నం చేసిన గొప్ప సాహితీకారులలో ఒకరన్నారు. హేతువాది 19వ శతాబ్దంలో 20వ శతాబ్ది మొదటి దశకంలో అతడు చేసిన రచనలు ఈనాటికీ ప్రజల మన్నలను పొందుతున్నాయని తెలిపారు. ప్రజలందరికీ అర్థమయ్యే వాడుక భాషలో రచనలు చేశారన్నారు. తెలుగు సాహిత్యంలో వాడుక భాష ఒరవడికి కృషిచేసిన వారిలో ముఖ్యుడన్నారు.'దేశమును ప్రేమించుమన్నా మంచి అన్నది పెంచుమన్నా' అంటూ తెలుగు వారు గర్వించదగిన గొప్ప దేశభక్తి గేయం రచించారని కొనియాడారు. నేటి విద్యార్థులందరూ నిరంతరం చెప్పగలిగేలా ఆ గేయాన్ని నేర్చుకోవాలని సూచించారు.

# వరదల కారణంగా ఇళ్ళు దెబ్బతిన్న బాధితుల జాబితాలు

**సచివాలయాలు,తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయాలు, కలెక్టరేట్లో ప్రదర్శన అభ్యంతరాలు ఉంటే సంబంధిత తహసీల్దార్, ఆర్డీఓల దృష్టికి తీసుకురావాలి**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో భారీవర్షాలు, వరద ప్రభావిత ప్రాంతాలలో నష్ట గణన ప్రక్రియ నిర్వహించగా అందులో 207 ఇళ్లకు సంబంధించి దెబ్బతిన్నట్టు సమాచారాన్ని నమోదు చేసారని, సదరు జాబితాను కలెక్టరేట్ లో ప్రదర్శించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. వరద నష్టాలను యాప్‌లో నమోదుపై సంబంధిత అధికారులతో ఆదివారం కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ భారీవర్షాలు, వరదల మూలంగా నష్టపోయిన ప్రాంతాలలో ఏఒక్క బాధితుడికి సహాయం అందలేదని చెప్పేందుకు వీలులేకుండా రీవెరిఫికేషన్ చేయాలనీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జాబితాలో అభ్యంతరాలు ఉంటే బాధితులు తక్షణమే సంబంధిత తహసీల్దార్, ఆర్డీఓల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భారీవర్షాలు, వరదల కారణంగా ఇళ్ళు నష్టపోయిన బాధితులకు ఈ నెల 25వ తేదీన పరిహారం అందజేయాలనిరాష్ట్రప్రభుత్వం నిర్ణయించింద న్నారు. ప్రస్తుతం ఎన్యూమరేషన్ చేసిన జాబితానుఆయా గ్రామ సచివాలయాలు, తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయా లతో పాటు కలెక్టరేట్‌లో కూడా ప్రదర్శించిన జాబితాను పరిశీలించుకుని అభ్యంతరాలు తెలియజేసే వారి వివరాలను పునఃపరిశీలించి సంబంధిత యాప్‌లో సోమ వారం నాటికి ఆధారాలతో సహాఅప్లోడ్ చేయాలన్నారు. బ్యాంకు ఖాతా నెంబర్ నమోదు ఏమైనా వ్యత్యాసం ఉంటె,వాటిని పరిశీలించి సరిచేయించాల న్నారు. స్వర్ణాంధ్ర@2047 సంబందించి మండల స్థాయిలో కార్యాచరణ ప్రణాళికను రూపొందించి సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అదేవిధంగా ఇందుకు సంబంధించి క్యూ ఆర్‌కోడ్‌తో విడుదల చేసిన పోస్టర్లను ప్రతీ గ్రామ,వార్డ్ సచివాలయాలు ,ప్రధాన కూడళ్లలో ప్రదర్శించాలన్నారు.

# అల్లంచర్ల భూ సమస్య పరిష్కారానికి కృషి





**- ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**

**టి.నరసాపురం,మేజర్ న్యూస్ :** అల్లంచర్ల భూ సమస్య పరిష్కరించి నిరుపేదలకు పంపిణీ చేయడానికి కృషి చేస్తానని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. మండలంలోని అల్లంచర్లలో 'ఇది మంచి ప్రభుత్వం' వందరోజుల్లో అమలు చేస్తున్న పథకాల పోస్టర్‌ను ఆదివారం ఆయనఆవిష్కరించారు.ఈసందర్భంగా స్థానికులు భూసమస్యతో పాటు గ్రామ సమస్యలు ఎంఎల్ఏ కు వివరించారు. దీనిపై స్పందించిన ఆయన మాట్లాడుతూ ప్రతి నిరుపేదకు భూపంపిణీ చేసే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు. గత ప్రభుత్వంలో తెచ్చిన లాండ్ టైటిలింగ్ యాక్ట్ ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేసిందని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వచ్చే దీపావళికి ఉచిత గాస్ పథకం అమలవుతోందని ఆయన తెలిపారు. ఉచిత బస్, ఉచిత ఇసుక వంటి అనేక ఫథకాలతో పాటు మెగా డిఎస్సీ అందిస్తున్న ఘనత ఎన్‌డిఎప్రభుత్వానికి దక్కుతుంద న్నారు.గతప్రభుత్వంలో 5ఏళ్ళలో కేవలం రూ.50లక్షలతో నియోజక వర్గంలో సిసిరోడ్లు నిర్మిస్తే వందరోజుల్లోనే రూ. 20కోట్ల ఎన్ఆర్ఇజిఎస్ నిధులు మంజూరు చేసి అబివృద్ధి పదంలో ముందుకు తీసుకెళుతున్నామన్నారు. గ్రామాల్లో అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసి కమిటీ సూచనలు మేరకురోడ్లు,డ్రైనేజీ త్రాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.కె.జగ్గవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జయ్య వరపు శ్రీరామ్మూర్తి ఇంటి వద్ద ఏర్పాటుచేసిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ,రాష్ట్ర ముఖ్యమంత్రి. చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి. పవన్ కళ్యాణ్, చిత్రపటానికి ఎమ్మెల్యే చేతులమీదుగా పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాస్,మాజీఎమ్మెల్యే గంటా మురళీరామకృష్ణ,కరాటం సాయి ,గడ్డమడుగు రవికుమార్,జయ్యవరపు శ్రీరామూర్తి,శీలం వెంకటేశ్వర రావు, నాయుడురామకృష్ణ గౌడ్,అడపా నాగరాజు,నల్లూరి వెంకట చలపతిరావు,చాత్రాతి యుగంధర్, పిన్నమనేని మధు,బంతు సత్యనారాయణ,చింతలపూడి నవీన్, పాలేటి సత్యనారాయణ,పెద్దిన సత్యనారాయణ, కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పరివర్తన్‌లో అంతర్జాతీయ సంజ్ఞ భాష దినోత్సవ వేడుకలు

**ఏలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక దొండపాడు నందు గల పరివర్తన్ బధిరుల పాఠశాలలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సంజ్ఞ భాష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా సహాయ సంచాలకులు బి రామ్‌కుమార్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మొదటిగా బి.రామ్ కుమార్ కేక్ కట్ చేసి బధిరులకు సైన్ లాంగ్వేజ్ డే శుభాకాంక్షలు తెలియచేసారు .అనంతరం మాట్లాడుతూ మాట్లాడలేరు ,వినలేరు అందువల్ల వారికీ సమాచారం అందించేందుకు పుట్టినదే ఈ సంజ్ఞభాష. ప్రపంచవ్యాప్తంగా చాలాసంకేత భాషలున్నాయి

వాటి ప్రాధాన్యానన్ని గుర్తిస్తూ వాటిపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 23వ తేదీ న అంతర్జాతీయ చాలా సంకేత భాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము అని అన్నారు చెవిటి వారు వ్యక్తుల పేర్లకు ప్రత్యేక సంకేతాలను వాడుతారు. ఫలితంగా వారు పూర్తి పేరును చూపించకుండానే ఆ



పేరు ఏంటన్నది బధిరులకు అర్థమవుతుంది. అనంతరం పరివర్తన్ పాఠశాల ప్రిన్సిపాల్ డి .శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం అంతర్జాతీయ సంజ్ఞా భాషల దినోత్సవం 6వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటుంది. దివ్యాంగులు (చెవిటివారు) కూడా అన్ని విషయాలూ తెలుసుకోవాలి అది వారి హక్కు అంటూ ఐక్యరాజ్యసమితి సంకేత భాషలను ప్రోత్సహిస్తోందన్నారు.

## ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి**



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:**ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు వేగవంతంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుపై సంబంధిత శాఖల అధికారులతో క్షేత్రస్థాయిలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా మండలంలో చిన్న తాడేపల్లి, కృష్ణయ్య పాలెం, పడాల గ్రామాలలో పర్యటించి సంబంధిత శాఖల అధికారులు, రైతులతో కలసి వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. రైతులు వద్ద నుండి ధాన్యము కొనుగోలుకు ఏటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ చెప్పారు. అనంతరం పడాల అగ్రికల్చర్ మార్కెట్ యార్డును సందర్శించి తేమ శాతాన్ని లెక్కించే పరికరాలను తనిఖీ చేసి వాటి పనితీరును పరిశీలించారు. మిషన్లు ఏమైనా పాడయినవి ఉంటే సరి చేయించి ఇంకా కావలసినవి సిద్ధం చేయాలని సంబంధితశాఖ అధికారులు ఆదేశించారు. వారం రోజులు ముందుగా మిల్లర్ల నుండి గన్ని బ్యాగులను సేకరించి సచివాలయాల్లో భద్రపరచాలని చెప్పారు. చిరిగిన గోనె సంచులు వేరు చేసి కుట్టించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అధికారులుకు సూచించారు. ఈ కార్యక్రమంలోజిల్లా వ్యవసాయశాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, సివిల్ సప్లై డిఎం టి.శివరామ ప్రసాద్, జిల్లా పౌరసరఫరాల అధికారి సరోజ, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు పి.మురళీకృష్ణ, తాహసిల్దార్ సునీల్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి ఆర్ఎస్ ప్రసాద్, సిఎస్‌డిటి, కోపరేటివ్ అధికారులు, వీఆర్వోలు, విఏఓలు, రైతులు, తదితరులు ఉన్నారు.

## జిల్లా పరిషత్ ఉద్యోగులకు బదిలీల ఉత్తర్వులు అందజేత



**ఏలూరు, మేజర్‌న్యూస్:** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ ఆదివారం జిల్లా పరిషత్ యాజమాన్యంలో పని చేస్తున్న ఉద్యోగులకు బదిలీ ఉత్తర్వులు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత నెల 17న ఉద్యోగుల బదిలీలపై నిషేధాన్ని ఎత్తివేసినందున, ఈ బదిలీలు చేపట్టారు . ఈ బదిలీలలో జిల్లా పరిషత్ యాజమాన్యంలోని అన్ని కేడర్లలో 429 మందిని బదిలీ చేయడం జరిగింది. ఈ మేరకు, బదిలీ ఆదేశాలు సంబంధిత ఉద్యోగులకు అందజేయబడ్డాయి. సందర్భంగా పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ, ఈ బదిలీలు ఉద్యోగుల పనితీరు మెరుగుపరచడానికి, సేవల నాణ్యతను పెంచడానికి చేపట్టిన చర్య అని తెలిపారు. ఈ బదిలీలు ఉద్యోగుల వ్యక్తిగత అభ్యర్థనలను, వారి కుటుంబ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, సమన్వయం చేయబడ్డాయి. ఉద్యోగులు తమ కొత్త స్థానాల్లో సమర్థవంతంగా పనిచేసి, ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉద్యోగులు, తమకు అందించిన సహకారం, మార్గదర్శకత్వానికి చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్.పి.ముఖ్యకార్యనిర్వాహణ అధికారి కె.యస్.యస్. సుబ్బారావు,ఉప ముఖ్యకార్యనిర్వాహణ అధికారి యస్.నిర్మలాజ్యోతి, జిల్లా పరిషత్ పరిపాలనాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సూర్య
పశ్చిమ గోదావరి
సోమవారం,
23 సెప్టెంబర్ 2024
2

# పూర్తి సబ్సిడీపై ఇచ్చే ఎలుకల నిర్మూలన మందు రైతులు పొందాలి



ముదినేపల్లి ,మేజర్‌న్యూస్ : నూరుశాతం సబ్సిడీపై ప్రభుత్వం ఇచ్చే ఎలుకల నిర్మూలన మందుని పొందాలని రాష్ట్ర టిడిపి రైతు విభాగం ఉపాధ్యక్షులు చలసాని జగన్మోహన్రావు రైతులకు సూచించారు. మండలంలో వ్యవసాయశాఖ పొలాలపై సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని అప్పారావుపేట, పేరూరు , శ్రీహరి పురం, ముదినేపల్లి గ్రామాల్లో చేపట్టింది. ఈ సందర్భంగా ఏడీఏ జి వెంకటమణి మాట్లాడుతూ ముదినేపల్లి మండలంలో అన్ని గ్రామాలకు 644 కిలోల ఎలుకల మందును పూర్తి సబ్సిడీపై ఇవ్వడం జరిగిందన్నారు. పొలాల్లో, ఖాళీ ప్రదేశాల్లో 98 శాతం నూకలు,రెండుపాళ్ళు నూనె 10గ్రాములు చొప్పున పొట్లాలు చేసి ఎలుకలు తిరిగే కలుగుల వద్ద ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో వేణుమాధవ్, శ్రీహరిపురం సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు , విఎఎలు , రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ పాలనే ఎన్డీఏ కూటమి లక్ష్యం



**సీనియర్ టిడిపి నాయకులు సుందరరామయ్య**

**ముదినేపల్లి ,మేజర్‌న్యూస్ :** ప్రజా సంక్షేమ పాలనే ఎన్డీఏ కూటమి లక్ష్యమని సీనియర్ టిడిపి నాయకులు , జిల్లా యువజన రైతు ఉపాధ్యక్షులు బొప్పన సుందర్రామయ్య అన్నారు. వందరోజులు ఇది మంచి ప్రభుత్వం ప్రక్రియలో ముదినేపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే దిశగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు , అమలు చేసిన పథకాల కరపత్రాలను ఇంటింటికి అందజేసి వివరించారు. ఇది మంచి ప్రభుత్వం వాల్ స్టిక్కర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజబాబు, తంటేపూడి శ్యాంబాబు, జంగం పోతురాజు, జంగం రాజ్యలక్ష్మి, కారే ఫ్రాన్సిస్ , నల్లపు శివ , జంగం రాజు, సచివాలయ సిబ్బంది , గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే ఈ కూటమి ప్రభుత్వం

**మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకున్న కూటమి ప్రభుత్వమని, సంక్షోభంలోనూ సంక్షేమం అందించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకే సాధ్యం అని బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఈరోజు తాడేపల్లిగూడెం 12వ వార్డు లో బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ వంద రోజుల్లో ఎన్డీఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల యొక్క సమస్యలను తెలుసుకున్నారు. తాడేపల్లిగూడెం పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. పట్టణంలో వర్షాకాలంలో మురుగు కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా మురుగు కాలువల్లో సిల్టు ను ఎప్పటి కప్పుడు తొలగించుటకు ఒక మిషన్ కొనుగోలు చేయుటకు, పట్టణంలో వివిధ గ్రాంట్లు 17.91 కోట్ల రూపాయలతో, 9.65 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు చర్యలు తీసుకున్నా మని తెలియజేశారు. పట్టణంలో గల మెయిన్ రోడ్డు గుంతలు రిపేర్ చేయుటకు 18.5 లక్ష రూపాయలు మంజూరు చేసి ఉన్నామని, 32.5 లక్షల రూపాయలతో ఒకటి రెండు మూడు, 33వ వార్డుల్లో నీటిఫరా మెరుగుపరచుటకు మెయిన్ లైన్, ఇంటర్ కనెక్షన్ లైన్లు వేయుటకు పనులు మంజూరు చేసామని, అలాగే అందరికీ శుద్ధి చేసిన నీటిని అందించడం గాను 5.50 కోట్ల రూపా యలు అంచనాల మొత్తంతో పంపులు చెరువు వద్ద నీటి శుద్ధి ప్లాంట్ నిర్మాణం చేపట్టడం జరుగుతున్నదని, డిసెంబర్ 2024లో పూర్తి చేయుటకు చర్యలు తీసుకున్నామని తెలియజేశారు.

అమృత్ 2.0 పథకం కింద 44 కోట్ల రూపాయల అంచనాలతో రెండవ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టడం, 100 కోట్ల రూపాయలతో రెండవ టౌన్ నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రతిపాదనలను తయారుచేసి పంపించటకు చర్యలు తీసుకున్నట్లుగా తెలియజేశారు.ఈ కార్యక్రమ ంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వలవల బాబ్జి, పాలూరి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశీ, తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు పట్నాల రాంపండు, దాట్ల జగన్నాథం, జనసేన నాయకులు గుండుమోగుల సురేష్, నల్లగంచు రాంబాబు, అసిస్టెంట్ కమిషనర్ రవి, నియోజకవర్గ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జిన్నూరులో ఇది మంచి ప్రభుత్వం



పోడూరు,మేజర్‌న్యూస్ : మండలంలో జిన్నూరు గ్రామంలో ఐడియల్ కాన్వెంట్ నందు కూటమి నాయకులు సమావేశం నిర్వహించారు, నాయకులు మాట్లాడుతూ ప్రజలందరూ గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉన్న తేడాని గుర్తించి కేవలం 100 రోజుల్లోనే ప్రజలకు జరిగిన లాభాన్ని గుర్తుంచుకోవాలి అని అన్నారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేని వెంటనే ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ పెంపు నిరుద్యోగ యువత కొరకు డీఎస్సీ అమలు చేశారని ఇచ్చిన మాటకి కట్టుబడి ఉండే ప్రభుత్వం యన్డిఏ ప్రభుత్వమని నాయకులు తెలిపారు, ప్రజల సమస్యల గురించి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని సమస్యల గురించి పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి నిమ్మల రామానాయుడు అని పోడూరు మండల అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి పద్మారావు పితాని వెంకటేష్ దాసరి రత్నరాజు భూపతి రాజు సత్యనారాయణ రాజు గిరిగి గోపాలకృష్ణ పాలవలస తులసిరావు కుక్కల సత్యనారాయణ దేవాళ్ళ ప్రసాద్ కోడి విజయభాస్కర్ దేవరపు దొరబాబు మేడిశెట్టి బుజ్జి తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు,

## 27న జరిగే రాష్ట్ర రైతు సదస్సును జయప్రదం చేయండి



ద్వారకాతిరుమల, **మేజర్‌న్యూస్:** 27న ద్వారకా తిరుమలలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జరుగు తున్న రాష్ట్ర రైతు సదస్సును జయప్రదంచేయాలని కోరుతూమండలంలోని నారా యణపురం, గుణంపల్లి, ఎం.నాగులపల్లి, పంగిడిగూడెం గ్రామాలలో రైతు సంఘం నాయకులు ప్రచారం నిర్వహించారు. ప్రచార కర పత్రాలను రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనా రాయణ ఆవిష్కరించారు. వివిధ గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేసి అన్ని పంటల రైతులందరూ సదస్సులో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు మాట్లాడుతూ రైతాంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర రైతు సదస్సులో తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధరలు కల్పించాలని కోరారు. మద్దతు ధరలు చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అన్ని గ్రామాల నుండి రాష్ట్ర రైతు సదస్సులో రైతులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బోయపాటి సత్యనారాయణ, గుర్రం రాంబాబు, తూంపాటి మురళి, గుర్రం పాపారావు, ఎల్. సోమరాజు, నందమూరి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.


## ప్లాస్టిక్ వాడకం వల్ల అనర్ధాలపై అవగాహన




నర్సాపురం,మేజర్‌న్యూస్: కేంద్ర,రాష్ట్రప్రభుత్వం వారి ఆదేశముల ప్రకారం “స్వచ్ఛత హి సేమ2024” పక్షం రోజుల (15రోజులు) కార్యక్రమములో భాగముగా ఆదివారం ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్ధాలను పట్టణంలోనీ వ్యాపారస్తులకువివరించారు. డ్రైన్ నందు చెత్త చెదరము శుభ్రము చేయించడం జరిగినది. ఈ కార్యక్రమము లో మునిసిపల్ కమీషనర్ యం అంజయ్య శానిటరీ ఇన్స్పెక్టర్ లు, సెక్రటరీలు, మేస్త్రిలు పాల్గొన్నారు.

## శ్రీ గంగానమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**- ఎమ్మెల్యే బడేటి చంటి ప్రత్యేక పూజలు**



**ఏలూరు, మేజర్ న్యూస్:** ఏలూరు 47వ డివిజన్ తిలక్ నగర్‌లో శ్రీ గంగానమ్మ, పోతురాజు బాబుల స్నాన సంబర మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యే బడేటి చంటికి ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వందనాల దుర్గాభవానీ, ఐ టిడిపి జిల్లా సెక్రటరీ లవరాజు, కో – ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, టిడిపి నాయకులు వందనాల శ్రీనివాస్, ఆర్నేపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కాగితం వారి వీధిలో భారీ అన్న సమారాధన






**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం 9వ వార్డు కాగితం వారి వీధిలో శ్రీ లక్ష్మీ గణపతి వినాయక చవితి నాలుగో వార్షికో త్సవం సందర్భంగా ఈరోజు ఆదివారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు సుమారు 1500 మందికి అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. మసీద్ సెంటర్ గుణ్ణం వారి వీధి, కాగితంవారి వీధి, తొమ్మిదో వార్డు ప్రజల సహాయ సహ కారాలతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలియ జేశారు. విందు భోజనాలను తలపించే రీతిగా స్త్రీ పురుషులకు వేరువేరుగా కౌంటర్లు ఏర్పాటు చేసి అన్న సమారాధన జరిపామని రానున్న కాలంలో ప్రజలందరూ ఆనందంగా ఉండడానికి ఈ ఉత్సవాల కొనసాగిస్తామని కమిటీ సభ్యులు తెలియజేశారు.

## వరద బాధితులకు 50 వేల రూపాయలు సాయం

**అఖిల భారతీయ యాదవ యువజన రాష్ట్ర అధ్యక్షులు బురుబోయిన శ్రీనివాస్**



కైకలూరు,మేజర్‌న్యూస్: ఇటీవల విజయవాడలో సంభ వించిన వరదల కారణంగా బాధితుల సహాయార్థం స్థానిక ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ పిలుపుమేర దాతలు విరాళాలను చెక్కులు, నగదు రూపంలో కామినేని అందించి తమ దాతృత్వాన్ని చాటుకు న్నారు. కైకలూరు మండలం ఆచవరం గ్రామంలో ఎన్డిఏ కూట మి అధికారం చేపట్టిన 100 రోజులు సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కామినేని సమక్షంలో అఖిల భారతీయ యాదవ యువజన రాష్ట్ర అధ్యక్షులు బురు బోయిన శ్రీనివాస్ (బిఎస్ ఆర్) వరద బాధితుల సహాయార్థం 50 వేల రూపాయలు కామినేని శ్రీనివాస్‌కి అందించారు. బురు బోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ వరద బాధితులకు నావంతు సహాయం అందించానని అలాగే గతంలో పలు గ్రామాల్లో చదువుకునే విద్యార్థులకు అలాగే గ్రామాల్లో యువతకు వాలీబాల్ కిడ్స్ ఉచితంగా అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కూటమి నాయకుల తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ దుర్గకి పి.హెచ్.డి ప్రధానం:చైర్మన్ వెంకట్రావు



ఆగిరిపల్లి, మేజర్ న్యూస్:మండల పరిధి గోపాలపురం సమీపంలో ఉన్న ఎన్.ఆర్.ఐ. ఇన్స్టిట్యూట్ ఆఫ్‌టెక్నాల జీ,ఇ సిఇ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్గా సేవలందిస్తున్న పుత్త దుర్గకు విట్ ఏ పి యూనివర్సిటీ,అమరావతి వారిచే పి. హెచ్.డి. డిగ్రీ ప్రధానం చేసినట్లు కళాశాల చైర్మన్ డా,రావి వెంకట్రావు తెలిపారు. ఈసందర్భంగాచైర్మన్ మాట్లాడు తూ విట్ యూనివర్సిటి, సి ఎస్ ఇ విభాగం, ఆచార్యులు డా,దీప్తి గొడవర్తి పర్యవేక్షణలో ఎ మల్టీ మోడల్ లెర్నింగ్ అప్రోచ్ ఫర్ద క్లాసిఫికేషన్ అఫ్ డీప్ సెంటిమెంట్స్ ఇన్ టెక్స్ట్ డేటా యుజింగ్ డీప్ లెర్నింగ్ అను అంశంపై పరిశోధన గావించారని,తన పరిశోధనా కాలంలో పుత్త దుర్గ పరిశోధనా పత్రాలను 8,పెటెంట్స్2,బుక్ చాప్టర్స్ 3 మరియు అంతర్జాతీయ జర్నల్స్ 4 ప్రచురించిన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్.ఆర్.ఐ. కళాశాల ఛైర్మన్ డా, ఆర్. వెంట్రావు, ప్రిన్సిపాల్ డా.సి.నాగ భాస్కర్,అకడమిక్ డైరెక్టర్ డా.జి.సాంబ శివరావు, అడ్మిన్ డైరెక్టర్ డా,జి. రోసయ్య, ఇసిఇ విభాగాధిపతి డా,టి.వెంకటే శ్వరరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు డా,పుత్త దుర్గను అభినందించారు.

## పరిసరాల పరిశుభ్రత మన కర్తవ్యం




**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** పరిసరాల పరిశుభ్రత కలిగి ఉండటం మన కర్తవ్యం అని గ్రామపంచాయతీ కార్యదర్శి ఎన్ సతీష్ పేర్కొన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మం గా చేపట్టిన ఈ స్వచ్ఛత హీ సేవాకార్యక్రమమం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆదివారందర్భగూడెం గ్రామపంచాయతీ లో కూటమి నాయకులతో కలిసి గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మురుగునీటి కాలువల శుభ్రత, ప్లాస్టిక్ వాడకం వలన జరిగే అనర్థాలపైన, బహిరంగ మలమూత్ర విసర్జన పైన అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. స్వచ్ఛత హీసేవా దినోత్సవంలో ప్రజల భాగస్వామ్యంతో వేడుకగా జరుగుతుంది అన్నారు. శ్రమదానాలు కూడా నిర్వహించి ప్రతి ప్రాంతాన్ని శుభ్రపరిచి ప్రజలందరికీ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షులు తమ్మిన సాంబ, నాయకులు అలవాలగంగిరెడ్డి,బుడిపిట్టిచిరంజీవి, కోర్సదుర్గారావు, వెల్ఫేర్ అసిస్టెంట్ ఆదాం, కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

**ఎం నాగులపల్లి అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార మహోత్సవాలు**



**ద్వారకతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని ఎం.నాగులపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్ నందు సూపర్వైజర్ కె మని ఆధ్వర్యంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌష్టికాహార మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ ప్రభుత్వం చక్కగా నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రంలో చిన్నారులు గర్భిణీలు కేంద్రంలో అందిస్తున్న ఆటపాటలతో కూడిన విద్యను సక్కగా వినియోగించుకుని అభివృద్ధి చెందాలి అని సూచించారు.అంగన్వాడి కేంద్రాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతు న్నాయని గర్భిణీలు బాలింతలు చిన్నారులు అందరూ ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూపర్వై జర్ సూచించారు. అనంతరం గ్రామంలో ఉన్న సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యకర్తలు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో జాషువా జయంతి



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** మహాకవిగుర్రం జాషువా 129వ జయంతి సందర్భంగా అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో వివిధ రకాల పద్య రచన పోటీలు నిర్వహించారు. స్థానిక సన్ సైన్ స్కూల్లో ఆదివారం జరిగిన ఈ పోటీలలో 15 పాఠశాలల నుండి 60 మంది విద్యార్థులు హాజరయ్యారు. పట్టణానికి చెందిన ప్రముఖులు న్యాయ నిర్ణే తలుగా వ్యవహారిం చారు. ఈనెల 28వ తేదీన బహుమతులు ప్రధానం చేయబడు తుందని నిర్వాహకు లుమట్ట సుధీర్ మోహన్ తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్ నిర్దేశించేవి క్రీడలు

**పెదవేగిలో 19ఏళ్ళ విభాగం క్రీడాజట్ల ఎంపిక**



**పెదవేగి,మేజర్‌న్యూస్:**విద్యార్థుల భవిష్యత్తు క్రీడలు నిర్దేశించేవి క్రీడలని. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఏదొక క్రీడలో ప్రావీణ్యతను సాధించాలని వెదవేగిలోని ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ వైవీఎస్. ఆచార్యులు అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో 19ఏళ్ళ విభాగం క్రీడాపోటీలు పెదవేగిలోని గురుకుల విద్యాలయంలో ఆదివారం నిర్వహిం చారు. క్రీడాపోటీలను ప్రారంభించిన ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ వైవీఎస్.ఆచార్యులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రీడాకారునిగా ఎదిగితే వారి భవిష్యత్ ఉన్నతంగా ఉంటుందన్నారు. క్రీడాకారులకు భవిష్యత్లో ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉంటాయని, దీన్ని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు క్రీడల్లో ప్రావీణ్యం పొందాలని ఆయన సూచించారు. ఆదివారం జరిగిన క్రీడాపోటీల్లో రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు ప్రాతినిధ్యం వహించే జిల్లాజట్లను ఎంపిక చేశామని ఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.జయరాజు తెలిపారు. ఈ పోటీల్లో కుస్తీపోటీల్లో బాలురు 20 మంది బాలికలు పది మందిని ఎంపిక చేశామన్నారు. అలాగే సాఫ్ట్బాల్ విభాగంలో 16మంది బాలురు, 16మంది బాలికలు, బేస్బాల్లో 16 మంది బాలురు, 16మంది బాలికలు ఎంపికయ్యారని ఆయన చెప్పారు. సెపక్ తక్రా పోటీల్లో బాలబాలికలు ఐదుగురు చొప్పున ఎం పికుమాళ్యారని, త్రోబాల్లో 12మంది బాలురు యోగాలో ముగ్గురు బాలురు ఎంపికయ్యారని జయరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు డీఈటీలు గురుమూర్తి, విజయలక్ష్మి, రాజా, శ్రీనివాస్, కుమార్, సునీల్, సాయిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# లిడ్‌క్యాప్‌ను పటిష్టం చేసి చర్మకారులకు ఉపాధి అవకాశాలు పెంచాలి



ఏలూరు, మేజర్‌న్యూస్: నిర్వీర్యం అయిపోయిన లెదర్ ఇండస్ట్రీ (లిడ్ క్యాప్ )సంస్థను పటిష్ట పరిచి, దానికి సంబంధించిన ఆస్తులను పరిరక్షించి అభివృద్ధి బాటలో నడిపించి పూర్వవైభవం తీసుకురావాలని రాష్ట్ర చర్మకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, తెలుగు రాష్ట్రాల ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పొలిమేర హరికృష్ణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఉదయం సంఘ కార్యాలయంలో ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో హరికృష్ణ మాట్లాడుతూ దశాబ్దాలు తరబడి చర్మకారుల జీవనస్థితిగతులు చాలా చాలా అధ్వాన ంగా ఉన్నాయని, ఏపీ, తెలంగాణలో తోళ్ల పరిశ్రమలు మూతబడి లెదర్ ట్రాన్స్ఫర్మేషన్ జరగడంలేదని తెలిపారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వాలు తోలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేవని అన్నారు. గతంలో తోళ్ళు పరిశ్రమలు ఉండేవని కాల క్రమంలో అవి మూతబడి పోయాయని,దశబ్దాల తరబడి ఆ వృత్తిలో లో జీవించిన వృధా కూలి పనులు చేసుకుంటూ జీవన%శీ% సాగిస్తున్నారని అన్నారు అన్నారు ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్ ప్రాంతంలో మినీ లెదర్ పార్కులు ఏర్పాటు చేయాలని తద్వారా జీవన ఉపాధికి బాటలు వేయాలన్నారు.త్వరలో చర్మకారుల జాతీయ సదస్సును ఏర్పాటు చేయనున్నట్లు హరికృష్ణ తెలియజేశారుఈ సమావేశంలో నాయకులు నార పాము కిషోర్, గంటాటి రమేష్, వేల్పుల కాటయ్య, చౌటపల్లి ప్రసాద్ ,చింతటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు అనంతరం శ్రీపర్రు మాజీ సర్పంచ్, చర్మకారుడు చౌటపల్లి ప్రసాదును జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూహరి కృష్ణ నియామక పత్రాన్ని అందజేశారు.

# నిరుపేద బాలింతకు చేయూత నిచ్చిన గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్



**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:** భర్త ప్రమాదంలో మరణించి ఇద్దరు చిన్నారులతో ఒంటరిగా ఉన్న నిరుపేద మహిళకు గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ ద్వారా ఆర్థిక సహాయం చేశారు.తాడేపల్లిగూడెం మండలం బంగారు గూడెం గ్రామంలో వెంకటలక్ష్మి అనే గర్భిణీ మహిళ తన డెలివరీ నిమిత్తం అమ్మ గారింటికి వచ్చినప్పుడు, తనఅత్తగారిఊరు ద్వారకా తిరుమలలో తన భర్తపోశయ్య ప్రమాదవశాత్తు యాక్సిడెంట్లు చనిపోయాడు. ఆ మరుసటి రోజు 17వ తారీకు వెంకటలక్ష్మి ప్రసవిం చడం జరిగింది. ఆమె కు భర్త తప్ప ఎటువంటి ఆధారం లేదు ఇద్దరు చంటి పిల్లలతో దిక్కు తోచని స్థితిలో పుట్టింటి వద్ద ఉన్నది. బాలింత వెంకటలక్ష్మికి ఆరు నెలల పాటు నెలకు 4000 రూపాయలు చొప్పున అందిస్తే కొంత ఆసరాగా ఉంటుందని ఫౌండర్ త్రికళ దాతల ద్వారా సేకరించి ప్రస్తుతం రెండు నెలలకు 8000 రూపాయలు ట్రస్ట్ జనార్దన్ రావు చేతుల మీదుగా అందించారు. రానున్న నాలుగు మాసాలలో 16000 అందించేలా మొత్తం 24000 అందించి బాలింత వెంకట లక్ష్మికి కొంచెం శారీరకంగా మానసికంగా నిలదొక్కుకున్న తర్వాత ఆ అమ్మాయికి పోషణ నిమిత్తం ఏదైనా మిషన్‌గాని,చిన్న వ్యాపారంగానీ ఏది సౌకర్యంగా ఉంటే అది దాతలు ద్వారా నిర్వహిం చడం జరుగుతు ందని చెన్న జనార్దన్ రావు ఒక ప్రకటనలో తెలియజే శారు.ఈ కార్యక్రమంలో ఆనందరావు మాస్టారు ప్రకాష్ మాస్టారు పాల్గొని ఈ కార్యక్రమానికి తోడ్పడిన త్రికళ కు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# వేయి జన్మలెత్తినా జగన్‌కు పాప పరిహారం పోదు



పాలకొల్లు, మేజర్‌న్యూస్: శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామి పవిత్రమైన కలియుగ దైవం భారతదేశంలో అన్ని రాష్ట్రాల ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో కొలిచే దేవాలయాన్ని వైసీపీ ప్రభుత్వం అప్పటి ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అపవిత్రం చేశారని భక్తుల మనోభావం దెబ్బ తీశారని ఎన్ని జన్మలెత్తినా ఆపాప పరిహారం పోదని బిజెపి, టిడిపి , అనేక ఆధ్యాత్మిక సంఘాలుకి చెందిన పలువురు దుయ్యబట్టారు, స్థానిక బుధవారపు వీధి నుండి పాలకొల్లు ప్రధాన రహదారుల గుండా గాంధీబొమ్మల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు,ఎంతో భక్తిశ్రద్ధలతో పూజించి తిరుపతి లడ్డు మహా ప్రసాదంగా హిందూ ధర్మం ప్రకారం స్వీకరిస్తారని, అటువంటి లడ్డుని గొడ్డు కొవ్వుతో చేప నూనెతో అపవిత్రం చేసిన అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్వర్గ ప్రాప్తి చెందలేరని రంకి రెడ్డి బుజ్జిబాబు అన్నారు జగన్మోహన్ రెడ్డి చిత్రపటాన్ని ఆహుతి చేస్తుంటే పోలీసులు అడ్డుకున్నారు,

ఈ కార్యక్రమంలో మాజీ శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ గాదె వెంకన్న, డాక్టర్ నంబూరి భాగ్యలక్ష్మి,మాజీ కౌన్సిలర్ శ్రీకాకుళం వెంకన్న, సెదగం సతీషు, వారిజా లిల్లీ, ధనలక్ష్మి, నారం శెట్టి సుబ్రహ్మణ్యం, ఉప్పరి, బద్రి, తదితరులు పాల్గొన్నారు,

# అంబేద్కర్‌ను అవమానించిన ఎమ్మెల్యే రఘురామపై చర్యలు తీసుకోవాలి

**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** అంబేద్కర్ బ్యానర్ చింపేసి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ని అవమానించిన ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణంరాజుపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రజల సమక్షంలో అంబేద్కర్‌కి బహిరంగ క్షమాపణ చెప్పాలని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కనికెళ్ల శ్రీను డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ కాళ్ళ మండలం ఏలూరుపాడు గ్రామం లో టీడీపీ ఎమ్మెల్యే అంబేద్కర్ బ్యానర్లు చింపిన సంఘటన దారుణం అన్నారు. ప్రజా ప్రతినిధి అయి ఉండి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ బ్యానర్‌ని చింపడం బాధాకరమన్నారు. బహిరంగంగా అంబేద్కర్ బ్యానర్ ని చింపటం అంబేద్కర్‌నిఅవమానించినట్టేనని ఆవేదన వ్యక్తం చేశారు.పట్టపగలు జనాల మధ్యలో బ్యానర్ చింపటం అంబేద్కర్ మీద ఎంత ద్వేషం ఉందో దీనిని బట్టి అర్థమవుతుంది ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, సిఎం చంద్రబాబు ఎమ్మెల్యేతో క్షమాపణ చెప్పించకపోతే దళితులంతా ఐక్యమత్యమై ఎమ్మెల్యే మెడలు వంచుతామని హెచ్చరించారు.